


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 24 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక :265 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా



**క్షమించండంటూ సీపీ ఆనంద్ పోస్ట్**

హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరంన్యూస్) జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్

➤ మిగతా 2వ పేజీలో..

# పివికి ప్రముఖుల నివాళి





**తెలుగు వాడైనందుకు గర్వకారణమని వెల్లడి**

హైదరాబాద్,డిసెంబర్23((అక్షరంన్యూస్)

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎస్ వేణుగోపాలాచారి, పివి కుటుంబ సభ్యులు వాణి తదితరులు పివి ఘాట్ వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పివి తెలుగు వాడైనందుకు గర్వకారణమని అన్నారు. ఆయన సంస్కరణలు దేశానికి మార్గం చూపాయని అన్నారు. దేశాన్ని క్లిష్ట సమయంలో ఆదుకున్నారని అన్నారు. పివి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు

➤ మిగతా 2వ పేజీలో..



# పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్23((అక్షరంన్యూస్)

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

# అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

**నేడు స్టేషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశం**

హైదరాబాద్,డిసెంబర్23అక్షరంన్యూస్)

: సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు

4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.



# చిత్రసీమ దిగ్గజం బెనగల్ కన్నుమూత

**శ్యామ్ బెనగల్‌గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ వాసి**

ముంబై,డిసెంబర్23(అక్షరంన్యూస్)

భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెంబర్ 14న హైదరాబాదు తిరుమలగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే సహా పలు అవార్డులు వరించాయి. శ్యామ్ బెనెగల్‌గా ప్రఖ్యాతిగాంచిన బెనగల్ల శ్యామ్‌సుందరరావు హైదరాబాద్‌లోని తిరుమలగిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్‌లో పట్టా పొందారు. 1959లో ముంబయి కేంద్రంగా ఉన్న ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేశారు.

➤ మిగతా 2వ పేజీలో..

# సినీ తారలు నిజజీవితంలోనూ నటిస్తున్నారు

- ప్రజల కష్టాల్లో ఎవ్వరూ భాగస్వామ్యం కారు
- రామ్ చరణ్, అల్లు అర్జున్ కంటే సోనూసూద్ నయం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నెం సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,డిసెంబర్23(అక్షరంన్యూస్)

సినీ తారలు సినిమాల్లోనే కాదు నిజ జీవితంలో కూడా నటిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా అన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే రామ్ చరణ్, అల్లు అర్జున్ వస్తారని నమ్మకం లేదని.. ఈ నటుల కంటే సోనూ సూద్ నయమన్నారు. ఈ నటుల కంటే సమంత, మంచు లక్ష్మి ఎంతో ఆదర్శంగా ఉంటారని తెలిపారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటూ కృత్రిమ సమాజంలో బతుకుతున్నారన్నారు. పిల్లలకు పుస్తకాలు ఇద్దామని అంటే తనకేం వస్తుందని ఒక నటుడు అన్నారన్నారు. సినీతారలు రాతి హృదయంతో ఉంటారంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాలు అల్లు అర్జున్ వివాదం చుట్టూనే తిరుగుతున్నాయి. అల్లు అర్జున్‌పై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. గొప్ప వాళ్ళం అని విర్రవీగే సినీ నటులకు ఎమ్మెల్యే యెన్నెం సూటి ప్రశ్న వేశారు. సినీ నటులు ఎవరైనా స్కూళ్లను, హాస్పిటల్స్‌ను దత్తత తీసుకున్నారా అని నిలదీశారు. సామాజిక అంశాలపై స్పందించడానికి కూడా సినీ నటులు డబ్బులు

➤ మిగతా 2వ పేజీలో..

# వంగరలో నవోదయ విద్యాలయం

**పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం**

➤ మిగతా 2వ పేజీలో..

# అమెరికాలో అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి

హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)

అమెరికాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసొటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అయితే, అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువ కులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అల ముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# భారీ నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు

**498 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్**

**ఊపిరి పీల్చుకున్న మదుపరులు**

ముంబై,డిసెంబర్23(అక్షరంన్యూస్)

గతవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు సోమవారం కాస్త కోలుకున్నాయి. వరుస నష్టాల నుంచి బయటపడ్డాయి. దీంతో మదుపరులు కాస్తా ఊపిరి పీల్చుకున్నారు. గత వారం స్టాక్‌మార్కెట్లు మదుపర్లకు పీడకలను మిగిల్చాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో ఈ వారాన్ని సూచీలు పాజిటివ్‌గా ప్రారంభించాయి. ముఖ్యంగా లోహ, రియాల్టీ, ÷నాన్సియల్ షేర్లు రాణించాయి. దీంతో సెన్సెక్స్ 498 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలను ఆర్జించింది. గత శుక్రవారం ముగింపుతో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 450 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 850 పాయింట్లకు పైగా లాభపడి 78, 918 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు

మొదలవడంతో కాస్త ఒడిదుడుకులకు లోనైనా చివర్లో మళ్లీ కోలుకుంది. చివరకు 498 పాయింట్ల లాభంతో 78, 540 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 150 పాయింట్ల లాభంతో రోజును



ప్రారంభించింది. చివరకు 165 పాయింట్ల లాభంతో 23, 753 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో సెయిల్, జిందాల్ స్టీల్, బంధన్ బ్యాంక్, జుబిలెంట్ ఫుడ్స్, మాక్రోటెక్ డెవలపర్స్ షేర్లు లాభాలు అందుకున్నాయి. నైకా, జొమాటో, కాన్ఫిన్ హోమ్స్, కేపీఐటీ టెక్నాలజీస్, దాల్మియా భారత్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 331 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 558 పాయింట్లు లాభపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.13గా ఉంది.

# మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి..

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ప్రదర్శన - ధర్నా
- ముగ్గురు మంత్రులు భాధ్యత తీసుకుని జిల్లా లో రైతులందరికీ రుణమాఫీ చేయాలి ..
- రైతు సంఘం నేతలు నున్నా నాగేశ్వరరావు ,బొంతు రాంబాబు




ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం:- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఏలాంటి మినహాయింపు లేకుండా బ్యాంకు లో అప్పు ఉన్న రైతులు అందరికీ పూర్తి చేయాలి అని, రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు భారీ ప్రదర్శన నిర్వహించి ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఖమ్మం జిల్లా లో లక్ష ఇరవై ఐదు వేల మంది రైతులకు పైగా కాలేదు అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం మొదట 41 వేల కోట్ల రూపాయలు అంచనా వేసి తర్వాత 31 వేల కోట్ల రూపాయలు ప్రకటించి ఆచరణ లో 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం విడుదల చేసింది అన్నారు, ఇందులో నాలుగు విడత విడుదల చేసిన రుణమాఫీ డబ్బు రైతుల బ్యాంకు ఎకౌంట్ లలో జమచేయలేదు అన్నారు, ప్రజా పాలన, రైతు సంబరాలు జరుపుకున్నారు కానీ రుణమాఫీ , రైతు భరోసా పెండింగ్లో ఉంచారు అన్నారు, ఆగస్టు 15న వైరా రైతు సభలో రైతు రుణమాఫీ ప్రకటన చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణంగా అమలు చేయడం జరిగింది అని తర్వాత సాంకేతిక సమస్యలు మూలం గా రాష్ట్రం లో 13 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదు అని ప్రకటించారు, వ్యవసాయ శాఖ 32 రకాల సాంకేతిక సమస్యలు ఉన్నాయి అని ప్రకటించి అందులో రేషన్ కార్డు, కుటుంబ నిర్ధారణ మాత్రం పరిష్కారం చేసి నాలుగో విడత రుణమాఫీ జాబితా విడుదల చేసింది అన్నారు మిగిలిన 30 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి మిగితా 10 వేల కోట్ల రూపాయలు పెండింగ్ రుణమాఫీ సొమ్ము రైతులు బ్యాంకు ఎకౌంటు లకు జమచేయాలని కోరారు.ఖమ్మం జిల్లా లో బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ పూర్తి చేసే బాధ్యత ముగ్గురు మంత్రులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు సీజన్ ల రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రుణమాఫీ పై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు రైతులను గందరగోళం కి గురి చేస్తున్నాయి అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమల్లో కి వస్తే వ్యవసాయ ఉత్పత్తుల మొత్తం కార్పొరేట్ సంస్థలు స్వాధీనం లోకి వెళ్లి ఆహార భద్రత కు ప్రమాదం వస్తుంది అని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తూ మంగళ, బుధ, గురువారం జిల్లాలో అన్ని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ప్రతులను దగ్ధం చేయాలి అని పిలుపు నిచ్చారు,రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, తాతా భాస్కరరావు,వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, గోడవర్తి నాగేశ్వరరావు, బిక్కసాని గంగాధర్ శీలం సత్యనారాయణ రెడ్డి, దుగ్గి కృష్ణ భూక్యా లక్ష్మా, జి, ఉమా, తూళ్లూరు రమేష్ , ఊరిడి సుదర్శన్ రెడ్డి,తోటకూర రాజు, కోల్లెటీ ఉపేందర్, దొండపాట్టి నాగేశ్వరరావు,దివీల వీరయ్య, బాణాల శ్రీనివాసరావు,మోరంపూడి పాండు రంగారావు, తాళ్ళపల్లి కృష్ణ,దొడ్డపనేని కృష్ణార్జున్ రావు సంక్రాంతి పురుషోత్తం, నవీన్ రెడ్డి తదితరులు తోపాటు జిల్లా నలుమూలల నుంచి రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లలో తక్షణ మరమ్మత్తులు
- 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి,డిసెంబర్23((అక్షరంన్యూస్)

స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్. శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే.....వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ది జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్లేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి.....న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనబీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అ÷-దదె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బ్జడెట్లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బ్జడెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. 13 బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్ కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2014-19 మధ్య విదేశాల్లో చదువుకున్న బీసీ విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 2024-25 బ్జడెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బీసీ భవనాల నిర్మాణాలకు 2016-17లో నాటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బీసీ నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బీసి భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు.

# చిత్రసీమ దిగ్గజం బెనగల్ కన్నుమూత

➢ మొదటి పేజి తరువాయి

మరో సంస్థలో క్రియేటివ్ హెడ్గా కొనసాగారు. 1962లో తొలి గుజరాతీ డాక్యుమెంటరీ రూపొందించారు. దశాబ్దం తర్వాత ఫీచర్ ఫిల్మ్ను ఆయన తెరకెక్కించారు. అనంత్ నాగ్, షాబానా అజ్మీ ప్రధాన పాత్రలో రూపొందిన ఆ చిత్రమే 'అంకుర్'. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో జాతీయ అవార్డు అందుకుంది. 'నిషాంత్', 'మంథన్', 'భూమిక', 'సమర్', 'హరి- భరీ', 'మండి'.. ఇలా బెనెగల్ దర్శకత్వం వహించిన దాదాపు అన్ని సినిమాలు అవార్డు దక్కించుకోవడం విశేషం. ఆయన డైరెక్షన్లో వచ్చిన చివరి చిత్రం 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్' గతేడాది విడుదలైంది. పలు లఘు చిత్రాలు, ధారా వాహికలకూ బెనెగల్ దర్శకత్వం వహించి తనదైన ముద్ర వేశారు. పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ వంటి అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ లెజెండరీ దర్శకుడి మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపాలు తెలిపారు. బెనగల్ మృతికి ప్రధాని మోడీ సహా ప్రముఖులు సంతాపం తెలిపారు.

# రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా

➢ మొదటి పేజి తరువాయి

ఘటనపై నిర్వహించిన ప్రెస్మీట్లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్గా మారింది.

# సినీ తారలు నిజజీవితంలోనూ నటిస్తున్నారు

➢ మొదటి పేజి తరువాయి

వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముప్పై వేల జీతం వచ్చినా మూడు వేల రూపాయలతో టికెట్ కొని సినీతారల స్టార్ డం కాపాడుతున్నారని అన్నారు. అర్ధరాత్రి పబ్బుల్లో, గోవాలో పార్టీల్లో నటులు ఉంటారన్నారు. ప్రజలకు ఇబ్బందులు వస్తే కనీసం ఒక్కరూ కూడా స్పందించరని మండిపడ్డారు. పాపులారిటీలో సినీ నటుల కంటే రాజకీయ నాయకులు తక్కువగా కనిపిస్తారు కానీ ప్రజా సంబంధాల విషయంలో తామే చాలా బెటర్ అని అన్నారు. ప్రజలను మనుషులుగా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. తమిళ నటులకు ఉన్న సామాజిక స్పృహ తెలుగు నటులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇండియాలో రికార్డు హిట్స్ ఇచ్చాం కదా అని అన్నారు. వైద్యానికి, చదువుకి దాచుకున్న డబ్బులతో వాళ్ళ సినిమాలకి వెళ్తే అభిమానుల గుండెల్లో గుణపాలు దించుతున్నారంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ నటులను, టెక్నిషియన్లను రెండు మూడు కుటుంబాలు తొక్కేస్తున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వాళ్ళకి ఎన్ని అవకాశాలు ఇచ్చారో లెక్క తీద్దామా అని అన్నారు. 'సినీ ఇండస్టీ నుంచి ఎవరైనా చర్చకు వస్తే నేను తెలంగాణకు జరిగిన అన్యాయంపై లెక్కలు బయట పెట్టడానికి రెడీ' అంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

# పివికి ప్రముఖుల నివాళి

➢ మొదటి పేజి తరువాయి

తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీపీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూదేవానికి దిశాదశ చూపిన నేతని అన్నారు. ఆయన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివన్నారు.


# వంగరలో నవోదయ విద్యాలయం

## పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం

హనుమకొండ,డిసెంబర్23((అక్షరంన్యూస్)

నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్నితెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్లోని లక్ష్మి గార్డెన్స్లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు. మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కంది పంటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు..కేసు నమోదు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ - 24(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన చర్లపల్లి తిరుమల్ రెడ్డి అనే రైతు కంది పంటను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని. రైతు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి ..యర్ర బాబు



ఖమ్మం/ వైరా డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)

ఈనెల 26 నుండి జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవాలను ఘనంగా జయప్రదం చేయాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యర్ర బాబు పిలుపునిచ్చారు, వైరా డిసెంబర్ 23 భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం వైరా సిపిఐ కార్యాలయం రజబ్ అల్లి భవన్ లో సీనియర్ నాయకులు ఎస్కే షరీఫ్ అధ్యక్షా తన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న యర్ర బాబు మాట్లాడుతూ భారతదేశంలో డిసెంబర్ 26 1925న కాన్పూర్ లో ఆవిర్భవించిన పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొంది బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మొదట జాతీయ పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో భూ సంస్కరణ కోసం చేసిన పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టు యోధులు సంవత్సరాల తరబడి జైళ్ళ లో నిర్బంధించబడినారు అని తెలిపినారు. తెలంగాణలో భూస్వామ్యలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపి గెరిల్లా యుద్ధం చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు అశువులు బాషారు ఈ పోరాట ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాలు భూమి నిరుపేదలకు పంచబడినది నాటినుండి నేటి వరకు రైతులు కార్మికులు విద్యార్థులు యువకులు మహిళలు నిరుద్యోగులకు సంఘాలు పెట్టి వారి సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందని వివరించారు. అటువంటి మహా చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తలుగా నాయకులుగా పనిచేయటం గర్వకారణంగా భావించాలని తెలిపినారు. ఈనెల 26 నుండి 2025 రాబోవు సంవత్సరం డిసెంబర్ 26 వరకు జరిగే పార్టీ శతవసంతాల ఉత్సవాలను గ్రామ గ్రామాన వాడ వాడ లా పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అందులో భాగంగా ఈనెల 26న శు క్రవారం ఖమ్మం లో జరిగే రెడ్ షర్ట్ ల వాలంటీర్ల కవాతును అనంతరం భక్త రామదాస్ కళాక్షేత్రంలో సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గారపాట అశోక్,కొండ రమ క్రీష్ణా ,మెట కొండ, జివిఆర్,బండరుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం సమాజానికి ఆదర్శం..




తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి

ఖమ్మం టిజిఓఎస్" ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)

యేసుక్రీస్తు చూపిన ప్రేమ, ఆయన త్యాగం ఈ సమాజానికి ఎంతో ఆదర్శమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి లు అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి శ్రీనివాసరెడ్డి లు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యేసు క్రీస్తు పుట్టినరోజు డిసెంబర్ 25 ను క్రిస్మస్ పర్వదినంగా క్రైస్తవ సోదరులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్పగా జరుపుకుంటారని అన్నారు. యేసుక్రీస్తు చూపిన మార్గం శాంతి మార్గమని, అందుకే ఆయనను కరుణామయుడు అంటారని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు అందరూ క్రిస్మస్ కేకును ఒకరి కొకరు తినిపించి ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అరుణ, జిల్లా డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మైనింగ్ ఏడి రావూరి సాయినాథ్, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి, ల్యాండ్ సర్వే ఎడి శ్రీనివాసరావు, డిపిఓ శ్రీనివాస్, డీఈవో సోమశేఖర్ శర్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, మిషన్ భగీరథ జిల్లా అధికారిని పుష్పలత, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీలత, జిల్లా హౌసింగ్ ఈఈ శ్రీనివాస్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు కొణిదేన శ్రీనివాసరావు (బుల్లెట్), గుంటపల్లి శ్రీనివాసరావు, జెడ్ఎస్ జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కోణార్, ఆయుష్ సగ్గుర్తి ప్రకాష్, వెంకన్న, ఎర్ర రమేష్, శంకర్, శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు, ప్రభుత్వ డ్రైవర్ల సంగం ఖమ్మం జిల్లా బాధ్యులు, జిల్లా గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి ....

### అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,

ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

# ఖమ్మానికే మణిహారం "తీగల"వంతెన ..





- కొత్త"ఏడాది"లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి...
- ఈ నూతన బ్రిడ్జితో ఆహ్లాదకర ప్రయాణం
- యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలి..
- డైవర్షన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి.
- బైపాస్, ప్రకాష్ నగర్ బ్రిడ్జిల మరమ్మత్తులు పూర్తి చేయాలి ...
- అన్ని డివైడర్స్ వంతెనలు ఆధునికరించాలి ..
- సమీక్ష సమావేశంలో మంత్రివర్యులు తుమ్మల ..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో నిర్మిస్తున్న తీగల వంతెనఖమ్మం గుమ్మానికి మణిహారంగా నిలుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా తుది హంగుల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మాత్యులు "తుమ్మల నాగేశ్వరరావు"ఆదేశించారు. అండ్ బి శాఖ అధికారులు, తీగల బ్రిడ్జి నిర్మాణ సంస్థ అశోక బిల్డకన్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరం రాజధాని తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మున్నేరు తీగల వంతెన అద్భుతమైన ఆకర్షణతో ఖమ్మానికి ల్యాండ్ మార్క్ కాబోతోందన్నారు. డిసెంబర్ 31-12-2025 లోగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో అబ్బురపరిచే విధంగా నిర్మించిన తీగల వంతెనను కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ వంతెనతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగడంతో పాటు ఖమ్మం అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. జనవరిలో అట్టహాసంగా ఈ బ్రిడ్జి ప్రారంభోత్సవాన్ని నిర్వహించేలా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం నగరంలోని సూర్యాపేట అశ్వరావుపేట ప్రధాన రహదారిలో 57/150 -58/400 రహదారిపై ఈ తీగల వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహారాష్ట్ర నాసిక్ చెందిన ఎంఎస్ అశోక బిల్డకన్ సంస్థ 180.00 కోట్లతో ఈ బ్రిడ్జిని 24 నెలల కాలంలో శరవేగంగా నిర్మిస్తుందని మంత్రి కితాబు ఇచ్చారు. మొత్తం 16 ఫౌండేషనల్లో 12 ఫౌండేషన్లు పిఆర్ మరియు బెడ్ బాక్సులతో సహా పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. స్లాబ్ సెగ్మెంట్స్ నిర్మాణం పూర్తయ్యాయని మిగిలిన పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ ని దారిమళ్లించేందుకు డైవర్షన్ రోడ్డును పాత వంతెనకు సమాంతరంగా నిర్మాణం చేపడుతున్నామని వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. డైవర్షన్ రోడ్డు పాత కాజ్ వే ని తారు రోడ్డు నిర్మించాలని మంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో కూడా ట్రాఫిక్ నియంత్రణకు పాత వంతెనను వాడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలోని బైపాస్ రోడ్ లో గల ఆర్ అండ్ బి బ్రిడ్జ్, ప్రకాష్ నగర్ లోని వంతెన మరమ్మత్తులతో పాటు అన్ని వంతెనల మరమ్మత్తులు శరవేగంగా చేపట్టాలన్నారు. నగరంలోని అన్ని డివైడర్స్ మరమ్మత్తులు చేపట్టాలని అలాగే చిన్న పరిమాణంలో ఉన్న డివైడర్ను పోలీస్ శాఖ సహకారంతో నిర్మించాలన్నారు. అన్ని వంతెనలు ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రశాంతమైన ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

# కళావేదికకు స్థలం కేటాయించాలి..



కట్టా కృష్ణార్జునరావు

ఖమ్మం/వైరా డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ను వారి క్యాంపుకార్యాలయంలో వైరా కళాకారులు కలిశారు . నియోజకవర్గ కేంద్ర గా వైరా పట్టణం మునిసిపాలిటీగా ఖమ్మం జిల్లాలోనే కళాకారులకు పేరుగాంచి ఉన్నదని కళాకారులను ప్రోత్సహించే విధంగా కళా వేదిక నిర్మించాలని దానికి తగిన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక కళాకారుల వినతి పత్రం అందజేశారు. వైరా పట్టణంగతంలో రాష్ట్ర స్థాయి నాటికపోటీలు నిర్వహించిన చరిత్ర ఉన్నప్రాంతం గుర్తింపు పొందిందని ఎందరో కళాకారులు స్వాతంత్ర పోరాటంలో సైతం ఎందరో మన వైరాకళాకారులుతమ కళారూపాలతో పోరాటస్ఫూర్తిని కలిగి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక శాసనసభ్యులు తమరు వైరాలో నిరంతర కళాప్రదర్శనలు నిర్వహించి వైరా ప్రాంత ప్రజలకు కళారూపాలను వీక్షించే సదవకాశాన్ని మరియు కళాకారులను ప్రోత్సహించే విధంగా కళావేదికను నిర్మించుటకు స్థలము మరియు భవనమును మంజూరు చేయించగలరని కోరారు. ఈ కార్యక్రమం లో కట్టా కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో స్థానిక కళాకారులు అయిన దాసరాజు కుటుంబరావు చల్లా కృష్ణారావు, సిహెచ్. వేంకటేశ్వరరావుఎస్ కె పాషా పూర్ణకంటి రామారావు తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి వూరుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## -అదనపు కలెక్టర్ వేణుగోపాల్...

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి రామాంజనేయ కాలనీ వాసులు తమ కాలనీ నందుగల పల్లె ప్రకృతి వనం ఎదురుగా వున్న మూడు ప్లాట్లు గత 20 సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వలన అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారినవి అని, సదురు ప్లాటు యజమానులు గత 16 సంవత్సరాలుగా పట్టించుకకోకపోవడం వలన ఆ యొక్క ప్లాట్లు అడవిని తలపించుచున్నాయని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి ఈ సెక్షన్స్ సూపరిటెండెంట్ కు ఎండార్స్ చేశారు. అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన బేతంపూడి పూర్ణ, గత 25 సంవత్సరాలుగా ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ ఏంపిహెచ్ డబ్లు(ఎఫ్) కోర్సును పూర్తి చేసి ఉన్నానని భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు అప్రెంటిస్ పూర్తి చేయుటకు అవకాశం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతీకి చెందిన కత్తుల సురేష్, బద్దు తండా, కుంటల్ల రెండు గ్రామ పంచాయతీ నందు ఒకే రేషన్ షాపు 667 రేషన్ కార్డుతో నడుస్తున్నదని అత్యధికంగా బద్ధతండ గ్రామపంచాయతీలో ఎక్కువ రేషన్ కార్డ్స్ ఉన్నాయని గత 14,15 సంవత్సరాల నుండి ఐదు కిలోమీటర్ల దూరం కుంటల వెళ్లి రేషన్ బియ్యం తీసుకొస్తున్నామని మా బద్ధతండ గ్రామపంచాయతీ ప్రజల కష్టాలు చూసి ఆదివాసీ నిరుద్యోగమైన నాకు కొత్త రేషన్ షాప్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పౌరసరఫరాల శాఖకు ఎండా ర్స్ చేశారు. చుంచుపల్లి మండలం శ్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి డిగ్రీ వరకు చదువుకున్నానని కుటుంబ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయని నా ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని రామవరం మాత శిశు కేంద్రంలో ఏదైనా రాసే పని కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ మూడవ వార్డులో నివాసం ఉంటున్న పేటేటి వెంకటేశ్వరరావు, 34 సంవత్సరాల క్రిందట సర్వే నెంబర్ 37/అ, 38/ఆ మింజు మీలే 469 చదరపు గజముల నివాస స్థలాన్ని కొనుగోలు చేసి స్వీయ అనుభవంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని గృహాన్ని నిర్మించుకొని ఉంటున్నానని, ఇంటి ప్రక్కన 5-11-59 లో నివాసం ఉంటున్న సదరు వ్యక్తి నా ఇంటి స్థలంలో తన యొక్క స్థలం ఉందని, నన్ను ప్రతిరోజు మానసికంగా ద్వేషిస్తూ, వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని కావున రిజిస్ట్రేషన్ దస్తావేజులు పరిశీలించి న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ

## ఇల్లు పేదల చిరకాల స్వప్నం ఈరోజు నుంచి నెరవేరబోతుంది..

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్





**ఖమ్మం/ వైరా డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)**
ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమం తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌పాల్గొని భూమి పూజ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల కల సహకారం అయితుంది... 10 ఏళ్ల కేసీఆర్ పరిపాలనలో పేదలు ఇళ్ళు లేక అనేక ఇబ్బందులు పడినారు.కెసిఆర్ రాక్షస పాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజలు విముక్తి పొంది. ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లు పేదల చిరకాల స్వప్నం ఈరోజు నుంచి నెరవేరబోతుంది.. దాంట్లో భాగంగానే వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌస్ లను నిర్మిస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం... ఈ మోడల్ హౌసింగ్ చూసే ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం ఇళ్లను నిర్మించుకోవాలని ఈ మోడల్ హౌస్ యొక్క ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి ఒక ఇంటి నిర్మాణం ఉంటుందని ఆ ఇంటి నిర్మాణం మీ అనుకూలంగా ఆ బడ్జెట్లో పూర్తయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాల రూపొందించి ఈరోజు మోడల్ హౌస్ ను స్థానిక మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు నిర్మించడం జరుగుతుంది. దాన్ని ప్రజలు సందర్శించే ఆ యొక్క మోడల్ ను మీ చిరకాల స్వప్నమైన ఇంటి కలను నెరవేర్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను... ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజాశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దొడ్డ పుల్లయ్య, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, బొళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పణితి శ్రీను, మల్లు రామకృష్ణ, కన్నెగంటి హుస్సేన్, దర్న రాజశేఖర్, ఏదునూరు శ్రీను, ఇటుకల మురళి, పఠాన్ జాన్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 23:**
లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ట్రైసిటీ ఆధ్వర్యంలో మండలంలోని గోవర్ధనగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమ %శీ%లో స్టడీ మెటీరియల్ దాత హరికిషన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్షుడు సురేష్ బాబు, బి.నరసింహా రెడ్డి, శోభ, అమంచ మధు. రఘుపతి, మేరీ, వేణుగోపాల్ రెడ్డి, కరుణ, శ్రీనివాస రావు, కరుణశ్రీ, మాదవి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి :

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :**
జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు, డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశంలో వందేళ్ల చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ

## -26న కొత్తగూడెంలో సిపిఐ వసంతోత్సవ ర్యాలీ..

## -సిపిఐ జిల్లా నాయకులు జమలయ్య...




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :**
భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 26న సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వసంతోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు, కొత్తగూడెం పట్టణ సహాయ కార్యదర్శి కంచర్ల జమలయ్య తెలిపారు. స్థానికి సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకుల సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ భారత దేశంలో వందేళ్ల చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ అని, స్వతంత్ర పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతర దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని తెలిపారు. వసంతోత్సవాల సందర్భంగా అన్నివార్డుల్లో జెండావిష్కరణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాలీకి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, జహీర్, ప్రభాకర్, ఎర్రబెల్లి శంకర్, నేరెళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రవణ్, ఇర్ఫాన్, నేరెళ్ల రమేష్, అజయ్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పలు ప్రైవేటు మెడికల్ షాపుల్లో సర్వే నిర్వహిస్తున్న..

### పి వై ఎల్- పి ఓ డబ్ల్యు నాయకులు.

### మెడికల్ దోపిడిని అరికట్టాలి..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 23( అక్షరంన్యూస్)**
మెడికల్ దందాపై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి అరికట్టాలని మరియు ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ - పి ఓ డబ్ల్యు కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా సాగుతున్న ఉద్యమంలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేట్ మెడికల్ షాపులకి వెళ్లి సర్వే నిర్వహించారు. మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని అన్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకురా పోవడంతో ఇష్ట రాజ్యాంగ మెడికల్ దందా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా ప్రైవేట్ మెడికల్ షాపుల నిర్వాహకులు మెడికల్ మాఫియా మరియు వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్న పరిస్థితి ఉందని వారు అన్నారు ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు లేని యెడల మెడికల్ మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సర్వేలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్. పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి. పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి ప్రతాపనేని శోభ పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టి ఝాన్సీ పి వై ఎల్ నాయకులు తోటా రమేష్ పాల్గొన్నారు.

# జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేషధారణలో విద్యార్థులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 23 :**
జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని భాంజీపేట ప్రభుత్వ ప్రా థమిక పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులు రైతు వేషధారణలో సోమవారం వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి జాతీయ రైతు దినోత్సవం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మొగిలి రామచంద్రం అనే రైతును విద్యార్థులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు నిమ్మ జయపాల్ రెడ్డి, కల్పన, నరేష్, రైతులు చాట్ల శ్రీను, కొమురయ్య, రాజు, బీరయ్య తదితరులు పాల్గొన్నారు

# బహుభాషా కోవిదుడికి ఘన నివాళి



**వంగరలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి**

**పీవీ నివాసంలో సంస్మరణ సభ.. హాజరైన మంత్రి పొన్నం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23(అక్షరం న్యూస్):**
భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా వంగరలోని ఆయన నివాసంలో సోమవారం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ముందుగా పీవీ నరసింహారావు విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ముద్దుబిడ్డ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాతి నిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గం బిడ్డ, వారు అంత అత్యున్నత స్థానానికి ఎదగడం మనందరికీ గర్వ కారణం అన్నారు. పీవీ నరసింహారావు మన దేశానికి 9వ ప్రధానమంత్రిగా సేవలు అందించారని, దేశ ఆర్థిక మంత్రిగా పనిచేసిన సమయంలో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడారని అన్నారు. అపర జ్ఞానంతో, అపార చాణక్యుడిగా రాజకీయ పదవులే తన వద్దకు వచ్చే విధంగా మౌనంగా ఉంటూనే ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామిక దేశమునకు మారుమూల ప్రాంతం నుంచి భారత ప్రధాని కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. పీవీ స్వగ్రామమైన వంగర గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పీవీ స్మృతి వనాన్ని త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడతామన్నారు. నవోదయ విద్యాలయాన్ని వంగర గ్రామానికి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పీవీ కుటుంబ సభ్యుల సహకారంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాగ రాజు, ఎమ్మెల్సీ వాణిదేవి, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇన్చార్జి ఒడితల ప్రణవ్, వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా, సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, పీవీ కుటుంబీకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శ..

### బియ్యం అందజేత.



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -24(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రని కి చెందిన పర్శ రాజు ఆదివారం అనారోగ్యం తో మృతి చెందడంతో వారి కుటుంబం ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబం కు , ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ నేపథ్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు కావడంతో మృతుని కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని తెలిపారు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షాదుల్ పాప యారాటి కర్ణాకర్, గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సడిమేల బాలయ్య సీనియర్ నాయకులు ముద్దం రాజు మామిండ్ల ఆంజనేయులు తలారీ నర్సయ్య మచ్చ కొండయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి పొన్న ప్రభాకర్..



**హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 23(అక్షరం న్యూస్ )**
హుస్నాబాద్ లోని జిల్లల్లగడ్డలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైట్ చార్జీలు పెంచిన తరువాత విద్యార్థులకు అందిస్తున్న మెనూ ను పాటించాలని,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు హాస్టల్ పరిసర ప్రాంతాలలో బుష్ క్లియరెన్స్ చేయాలని అధికారులను ఆదేశించారు.హాస్టల్ వాటర్ ప్లాంట్ను పరిశీలించారు.ఎప్పటికప్పుడు ట్యాంక్ లు శుద్ధి చేయాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో ఉపయోగపడే మొక్కలు నాటాలని మునగ , జామ , మామిడి కూరగాయలు తదితర మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం ఆదివారంపేట ఎస్సీ కాలనీ లోని కన్నూరి బాణయ్య డయాలసిస్ అనారోగ్యం తో బాధపడుతుండగ వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసి మైద%శీ% భారతి-వరప్రసాద్,గ్రామ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ అట్టేతిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, కుర్రే కొమురయ్య, రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, నాయకులు కన్నూరి కిరణ్, కన్నూరి వంశీ, బొడ్డు కృష్ణ, ఇల్లందుల కిరణ్, గోడిశేల రాజయ్య కన్నూరి మైసయ్య రత్న రమేష్ తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 23.**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని పురపాలక సంఘ వార్డు కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్న కోరారు. సోమవారం పురపాలక సంఘ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పురపాలక సంఘ రెండవ వార్డు కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్న గౌడ కుల సంఘ విజ్ఞప్తిని ఆమె పాలక మండలిలో గౌడ కుల సంఘ వీరోచిత పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలోని కురవి గేటు ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు స్థలము కేటాయించాలని కోరగా దానికి పాలకమండలి సభ్యులు సానుకూలంగా స్పందించి ఏకీభవించారు. పాలకమండలి చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యురాలు ఇందిరా వెంకన్నల విన్నపాన్ని త్వరలోనే అమలు చేసేందుకు పాలకమండలి సభ్యుల అభిప్రాయం మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఫ్లోర్ లీడర్లు వెన్నం లక్ష్మారెడ్డి, సుర్నపు సోమయ్య, బి విజయ సారథి రెడ్డి, పాలకమండలి సభ్యులు, పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరన్న జాతర ఏర్పాట్లపై సమీక్ష

### హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### జనవరి 10న మొదలుకానున్న బ్రహ్మోత్సవాలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23(అక్షరం న్యూస్):**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు జనవరి 10 న స్వామి వారి కళ్యాణం తో మొదలుకానున్నాయి. వీరన్న ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నేడు అన్ని శాఖల అధికారులతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.కిషన్ రావు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆదేశాల మేరకు పోలీస్ శాఖ, ఆర్డీవో, రోడ్లు భవనాలు, విద్యుత్, జిల్లా అగ్నిమాపక శాఖ, పౌర సంబంధాల శాఖ, ఆర్టీసీ , ఆబ్కారీ శాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ, జిల్లా టూరిజం, గ్రామీణ నీటి సరఫరా శాఖ, దేవాదాయ దర్మాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి సమన్వయంతో జాతరను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు జాతర ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి

## మంత్రి సీతక్కను కలిసిన వివోఏల జేఏసి రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 23:**
రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను మండల కేంద్రానికి చెందిన ఐకేపీ వీవోఏల జేఏసీ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు మినుముల పద్మావతి సోమవారం కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క ఈ నెల 27న మీరందరూ రాజ్ భవన్ కు వస్తే మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 23/అక్షరంన్యూస్:**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అమిత్ షా చేసిన వాఖ్యలకు నిరసనగారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేర కు స్థానికఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వ ర్యంలో నేడు మధ్యాహ్నం2గంటలకు ఎల్లా రెడ్డి పట్టణకేంద్రంలోనిఅంబేద్కర్ చౌరస్తావ ద్దనిరసన కార్యక్రమం ఉంటుందని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడుకురుమ సాయిబాబా తెలిపారు సోమవారం ఆయన విలేకరులతోమాట్లాడుతూఈనిరసన కార్య క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మెహన్ పాల్గొంటారనిఎల్లారెడ్డి మండలంలోని మా జీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ స ర్పంచ్లు మాజీఎంపీటీసీలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీగ్రామఅధ్యక్షులుకాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొనికార్యక్రమానికివిజయ వంతంచేయాలనికోరారు

## ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

### కామారెడ్డి జిల్లా పర్యవేక్షకుడు మంథని సామెల్ మాదిగ





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 23/అక్షరంన్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ వెంటనే చేపట్టాలని లేనిప క్షంలోఎస్సీ రిజర్వేషన్లవర్గీకరణఅమలు మ రింత జాప్యంజరగకుండావర్గీకరణ అడ్డు కుంటామంటున్న స్వార్దపరుల గుండెలు అ దిరిపడేలామాదిగ డప్పులతో ఫిబ్రవరి3న హైదరాబాద్ లో నిర్వహించే సభ దద్దరిల్లా లని ఆయన పిలుపు నిచ్చారు సోమవారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీలో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలోసమావేశాన్నిఏర్పాటు చేశారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బా బాసాహెబ్ అంబేద్కర్ కన్నకళలనునిజం చేయడానికి దళితుల్లోసామాజిక న్యాయం కోసంమందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ముప్పైఏండ్ల పోరాట ఫలిత మేఎస్సీరిజర్వేషన్లవర్గీకరణఅని అన్నారు భారతఅత్యున్నతన్యాయస్థానంఎస్సీ వర్గీక రణ అమలుచేయమనిఇచ్చినతీర్పును డాఅమలుచేయకుండాఅడ్డుకుంటమంటున్నస్వార్థపరులవారికి కొమ్ము కాసే ప్రభు త్వానికివేయిగొంతులులక్షడప్పులతోమాదిగలసత్తాచాటుతామనితెలిపారు అందుకో సంఎమ్మార్పీఎస్ అనుబంధవిభాగాలకార్య కర్త మొదలు జిల్లారాష్ట్ర స్థాయికిఎదిగిన నాయకులుప్రతీఒక్కరూఫిబ్రవరి3నసంకకుడప్పువేసుకునిహైదరాబాద్ కురావాల్సింది గాఆయన పిలుపునిచ్చారుఈకార్యక్రమంలోఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకుడు కం తీపద్మారావుమాదిగ ఎంఆర్ పిఎస్ సీని యర్ నాయకులుశివానందబట్టువెంకట్ రామ్ మహిళ అధ్యక్షురాలు సత్తిగారిలక్ష్మీ మాదిగఎంఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు మెక్కా సాయిమాదిగనాగి రెడ్డిపేట అధ్యక్షుడుతొంటసాయిలురవిఎవన్ రాజుబాణాపురంలా వణ్య రామారెడ్డి బుజ్జమ్మ రాజ్యలక్ష్మి పర్వ య్య లింగపేట్ రాజు భవానీపట్ లొంకల పల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు

## ఖిలాషాపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రంథాలయ పుస్తుకాల వితరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబరు 23:**
మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇంటర్నేషనల్ అసోషియేషన్ ఆఫ్ హ్యూమన్ వాల్యుస్ యునైటెడ్ కింగ్ డమ్ లండన్ వారి సౌజన్యంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ హైదరాబాద్ వారు సోమవారం సుమారు రూ.30 వేల విలువైన పుస్తకాలను అందజేశారు. అలాగే పాఠశాలకు సుమారు రూ.10 వేల విలువైన బీరువాను బహుకరించారు. కార్యక్రమంలో సంస్థ లోకల్ ప్రతినిధులు బండి చైతన్య కిషోర్, ఉప్పుల రవి, చింత బాలయ్య, ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారతిరవిందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లేష్, శ్రీకాంత్, కళావతి. శ్రీనివాస్ రెడ్డి, సమన్వయ కర్త శాగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం జి.యం.కార్యాలయంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి.-3 జి.యం. నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడా ప్రాంగణం ఏరియా లోని వివిధ గనులు, విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి తిలకించారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. స్థానిక కళాకారులు జానపద, సినీ గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని



విద్యార్థులు, సేవా సభ్యులు జానపద, సినిమా గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, అధికారులు పి.శ్రీనివాసులు, వై.విజయశేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వరరావు, జే.రాజశేఖర్, రాజేంద్రకుమార్, సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

## కళ్లకు గంతలతో వాహనం నడిపిన మ్యాజిక్ హరి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జి.యం.ఆర్.జి.1 లలిత్ కుమార్ జి.ఎమ్ కార్యాలయంలో సోమవారం పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం మాజీ సింగరేణియన్ స్థానిక మేజిషియన్ మేజిక్ హరి కి కళ్ళకు గంతలు కట్టారు (బ్లైండ్ ఫోల్డ్) అంతకుముందు గంతలను డి.జి.యం పర్సనల్ కిరణ్ బాబు,సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి లతో కలసి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం జి.ఎమ్ కార్యాలయం నుండి సాయంత్రం వేడుకలు జరిగే జవహర్ లాల్ నెహ్రు స్టేడియం వరకు జి.యం తొ పాటు సెక్యూరిటీ సిబ్బంది, పలువురు సింగరేణి అధికారులు వెంటారాగా మేజిషియన్ మేజిక్ హరి మోటార్ బైక్ నడిపారు. సింగర్ నీ స్టేడియంలో జీఎం వివిధ స్టాల్స్ ప్రారంభించారు. రెస్క్యూ సేఫ్టీ పర్యావరణం అన్వేషణ తదితర విభాగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ప్రారంభిస్తున్నట్టు జెండా ఎగరవేసి బెలూన్లు గాలిలోకి విడిచిపెట్టారు. జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి వెలుగులు అందిస్తున్న విద్యుత్తు సంస్థలకు బొగ్గు ప్రధాన కారణమని అన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధికి బొగ్గు ఎంతో ఉపయోగపడుతుందని ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మికులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.యమ్. సతీమణి మరియు సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్లతోపాటు అధికారులు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొని హరిని అభినందించారు. సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్, ఏఐటియుసి ఏఐటీయుసి నాయకులు స్వామీ, మడ్డి ఎల్లయ్య, ఆరేల్లి పోషం, సి.ఎం.ఓ.ఐ నాయకులు పోనోగోటి శ్రీనివాస్, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, , ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, కుమార స్వామీ, పర్చేజ్ అధికారి బీమా ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, రమేష్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఫారెస్ట్ అధికారి కర్ణ, డి.వై.ఎస్.సి వరప్రసాద్, వీరారెడ్డి, మరియు లేడిస్ క్లబ్ సభ్యులు సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి బీన సింగ్, చిలుక లక్ష్మి ఇతర అధికారులు

# అవార్డు గ్రహీత చల్లా రవీందర్ రెడ్డిని సన్మానించిన సింగరేణి అధికారులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఇటీవల దన్బాద్ లో రెస్క్యూ సిల్వర జూబ్లి అవార్డు పొందిన చల్లా రవీందర్ రెడ్డిని సింగరేణి అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ రామగుండం రీజియన్ లోని ఓసిపి 3 గనిపైన రిలే ' ఏ ' మైనింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ధన్ భాద్ లో జరిగిన కార్యక్రమంలో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూదన్ రావు గారు చల్లా రవీందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీసులో పూర్తిచేసుకుని డి జి ఎం ఎస్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మనమైన్ కు గర్వకారణం అని అన్నారు. చల్ల రవీందర్ రెడ్డి సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మంచి గుర్తింపు పొందారని వారి సేవలు మన గనిలో కూడా ఉపయోగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గని మేనేజర్ భరత్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ పాపయ్య, అధికారులు రమేష్, ప్రసాద్, కృష్ణమూర్తి, వద్నాల శ్రీనివాస్, యశ్వంత్ తో పాటు మైనింగ్ స్టాఫ్ నాయకులు మాదాసు రామ్మూర్తి , కొవ్వూరి వెంకటేష్, కలగూర శ్రీనివాస్, రామ్ టెంకి శంకర్, రాజేష్, బండ కృష్ణ, వినయ్ , జావిద్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరుకున్నమహిళా సంఘం భవనానికి మరమ్మతులకు నిధులు కేటాయిస్తా

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 23:**
మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న మహిళా సంఘం భవన మరమ్మతుల కోసం నిధుల కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా, సానుకూలంగా స్పందించి పది రోజుల్లో మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యకురాళ్లు అంబీరు అరుణ, పబ్బ నాగలక్ష్మి, నాయకులు పోకల శ్రీనివాస్, చింత నరేష్ శేఖర్, వరలక్ష్మి, నల్ల మౌనిక, నూనె వరలక్ష్మి, నోముల యాదలక్ష్మి, మేడిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతుకు ఘన సన్మానం మిలీనియం ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకి ఎంపీగా



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:**
కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం, జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన రైతు వేముల వెంకటేశ్వర్లు లను సోమవారం హైదరాబాదులోని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయ ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది.కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా దత్తత గ్రామమైన కల్వచర్ల గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు వేముల వెంకటేశ్వర్లు గత పది సంవత్సరాలుగా కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక సహకారంతో వివిధ పంటలలో కొత్త రకాలను, సంకరాలను సాగు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మంచి దిగుబడులు పొందుతూ మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు కావున కృషి విజ్ఞాన కేంద్రం అతనిని మిలీనియం ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ కి నామినేట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారు రైతు అవలంబిస్తున్న వివిధ పంటలలో కొత్త సాంకేతికతను మరియు కృషి విజ్ఞాన కేంద్రం సహకారం ని గుర్తించి మిలీనియం ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకి వేముల వెంకటేశ్వర్లు ని ఎంపిక చేయడం జరిగింది, రైతు ఈ అవార్డును డిసెంబర్ 2వ తారీకు న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ అగ్రికల్చర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, విశ్వవిద్యాలయ యూనివర్సిటీ ఆఫీసర్స్ మరియు శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావుకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్**
దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు పలువురు ఎమ్మెల్యేలు పీవీ కుటుంబ సభ్యులతో కలసి నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి

## .... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 23 అక్షరం న్యూస్‌బీ**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మంథని పట్టణానికి చెందిన ఏ. శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని, ఇతనిపై ఫిర్యాదు చేసినప్పటికీ సీఐ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం 6వ డివిజన్ కు చెందిన ఎం.లక్ష్మన్ వృద్దాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, నాయందు దయ తలిచి దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి విద్యార్థుల ర్యాలీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో భారత దేశ 5వ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123 వ జన్మదిన పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలం లోని లక్కారం, మచ్చుపేట మరియు రామగిరి మండలం లోని బేగంపేట గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణవేణి విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, రైతులు దేశానికి వెన్నుముక లాంటి వారు అని, వారు లేకపోతే మన పరిస్థితి ఎలా ఉంటుందో, వారు సాగు చేసే వివిధ రకాల పంటల గురించి చాలా బాగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లు అత్తె చంద్రమౌళి, మేడగొని సతీష్, మాజీ ఎంపీటీసీ పంజాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**– భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:**
భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ... ంక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు ఇండ్లు లేక ఎందరో ఉన్నారని,ఇల్లు నిర్మించే కార్మికులకే సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కూలీల వలన సొంత ఊళ్ళలో పని దొరకక వారి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. భవన కార్మికులు నిర్మించే నిర్మాణాలతో సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బాగోగులు చూసుకోవాలన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సొంత భూమి ఉన్న నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చిలువేరు స్వామి కోరారు.

# ఏసుక్రీస్తు జననం లోకానికి వెలుగు....

## గత 16 సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ నిర్వహించడం అభినందనీయం...

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్..,..

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)**
ఏసుక్రీస్తు జననం లోకానికి వెలుగు అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రా%శీ%దాసు నాయక్ అన్నారు. సోమవారం వైరాలోని ఆర్సిఎం చర్చి రోడ్ లో నేత్ర ఐ కేర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రబోధించిన ప్రేమ మార్గంలో అందరూ పయనించాలని ఆ బాల యేసు అందరి హృదయాల్లో పుట్టాలని అన్నారు.. గత 16 సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అనంతరం సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ,వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములు, సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు కంకణాల అర్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, దార్న రాజశేఖర్ తమ్మి అశోక్ మిట్టపల్లి కిరణ్, బోళ్ళ గంగారావు ,పనితి శీను, పమ్మి తిరుమలరావు, తేజవత్ బాలమ్మ, మూకర అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి....

### ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు . ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు అందరికీ 136వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ .. సతీమణి మనాలి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హట్టహాసంగా సోమవారం రాత్రి గోదావరిఖని సింగరేణి స్టేడియం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ దంపతులు హాజరయ్యారు. సింగరేణి స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను వారు పరిశీలించారు. కార్మికులను కలుసుకున్నారు. సింగరేణి సంస్థ లోని వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో సింగరేణి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. సాంస్కృత ప్రదర్శనల అనంతరం మక్కాన్సింగ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే ఒక గొప్ప ప్రభుత్వ రంగ సంస్థగా వెలుగొందుతుందిసింగరేణి సంస్థ ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతున్నదింగరేణి కంపెనీలో కార్మికులు రక్తాన్ని చెమటగా మారుస్తూ దేశానికి వెలుగులు అందించడంలో కార్మికుల పాత్ర అభినందనీయం. సింగరేణి సంస్థ నాడు తట్ట చెమ్మసులతో ప్రారంభము అయి నేడు ఆధునికత యంత్రాలతో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ ముందుకు సాగుతుంది. సింగరేణి సంస్థ ద్వారా రామగుండం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ ఈ ప్రాంత అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతుంది అని చెప్పడం జరిగింది. గతంలో సిఎస్ఆర్ డిఎంఎఫ్టి నిధులు వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగింది కానీ ఇప్పుడు ఆ నిధులను ఈ ప్రాంతంలోనే ఖర్చు చేస్తూ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది. నేను ఎమ్మెల్యేగా గెలిచినాక తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ఒక సింగరేణి కార్మికుని రూపంలో వెళ్లి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది... అది సింగరేణి కార్మికుల మీద నాకు ఉన్న ప్రత్యేకమైన ప్రేమ అభిమానం సింగరేణి కార్మికులకు త్రాగునీరు విషయంలో ఇబ్బంది తలెత్తడంతో సింగరేణి చైర్మన్ తో మాట్లాడి రక్షిత మంచినీటి కోసం గ్రావిటీ ఫిల్టర్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. సింగరేణి కార్మికులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటారని సంస్థ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది

గత పాలనలో సింగరేణి పూర్తి స్థాయిలో విధ్వంసము కి గురి అయ్యింది అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సింగరేణి సంస్థ పురోగభివృధికి పాటుపడుతుందని చెప్పడం జరిగింది.సింగరేణి సంస్థ మరియు జెన్ కో ద్వారా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నీ, మేడిపల్లి %ూజ%-4 లో సింగరేణి 500 మెగావాట్ల జల విద్యుత్ ప్లాంటు త్వరలోనే నెలకొల్పబోతుందని చెప్పడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సింగరేణి ప్రైవేతీకరణకి వ్యతిరేకంగా పోరాటం చేసింది అని, కొత్త బొగ్గు గనులు కోసము ప్రయత్నాలు చేస్తుంది అని చెప్పడం జరిగిందికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కార్మిక వర్గానికి వారి సంక్షేమ కోసం ఎమ్మెల్యేగా ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఇంకా ఈ ఆవిర్భావ కార్యక్రమంలో రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ గారు, అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్ గారు సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాచ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులకు పాల్గొన్నారు.

# సరికొండ వీరంరాజు

## జ్ఞాపకార్థం నిరుపేదలకు దుప్పట్లు పంపిణి..




**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)**
తల్లాడ మట్టమ్మ హొటల్ నిర్వాహకులు స్వర్గీయ సరికొండ వీరంరాజు జ్ఞాపకార్థం వారి మనవడు సరికొండ అప్పలరాజు, లక్ష్మీ పద్మావతి దంపతుల కుమారుడు లోకేష్ రాజు సోమవారం తల్లాడలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా తల్లాడలోని క్రీస్తు సంఘం చర్చిలో నిరుపేదలకు వీటిని అందించారు. ఈ సందర్భంగా లోకేష్ రాజు మాట్లాడుతూ తన తాత జ్ఞాపకార్థం పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పేదలను గుర్తించి ఇవ్వటం జరుగుతుందని, అలాగే ఈ ఏడాది కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు, అనాధలకు సుమారు 50 మందికి పైగా దుప్పట్లో అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇశ్రాయేలు, సంఘస్తులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో పీవీ 20వ వర్ధంతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 23(అక్షరం న్యూస్):**
భారతరత్న,మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి కార్యక్రమం సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అంచెలంచెలుగా ఎదిగి దేశ ప్రధానిగా సేవలు అందించిన పీవీ ఈ ప్రాంత వాసి కావడం గర్వకారణం అన్నారు. పీవీ దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాశ్, సీనియర్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్, కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్, ఎదులాపురం తిరుపతి, పచ్చునూరి కరుణాకర్, గజ్జల రమేష్, వల్లెపు మహేందర్, బొల్లంపల్లి రాజు, దేవరాజు శంకర్, శంకర్, ఎస్ ఆర్ టి కళాశాల ప్రిన్సిపల్ ఎదులాపురం మొగిలి, ఎస్ ఆర్ టి కళాశాల విద్యార్థులు, పివి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన.. మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)**
పెద్ద మునగాల గ్రామ పంచాయతీ లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ముగ్గురికి సీఎం అర్ఎఫ్ చెక్కులను అందించారు. బాలేద మంగమ్మ కు 16000 రూపాయలు దాడే రామాదేవి 18000 రూపాయలు మరికంటి వినోద్ 16000 రూపాయల చెక్కలను లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తారని రైతులకు త్వరలోనే రైతు భరోసా అకౌంట్ లో పడతాయి అని సంక్రాంతి కీ ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుతుందని వైరా నియోజక వర్గం ను రాంధాస్ నాయక్ నాయకత్వములో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ అద్యక్షుడు కంచు బీరయ్య సోల శ్రీను బైరం బాలరాజు పిట్టల హుస్సేన్ బంటు లాలయ్యా మరికంటి సైదులు భూమా శ్రీను తధితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు నివాళులర్పించిన

### తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. సోమవారం హైదరాబాదులోని పివి ఘాటు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ నారపోగు వెంకట్ తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, శీలం కోటారెడ్డి, ఎర్రి నరసింహారావు, బానోతు నరసింహారావు అనంతరం వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా దేశానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని కోరారు.

# విద్యా వ్యవస్థపై సమ్మె ఎఫెక్ట్

- **14 రోజులుగా సమ్మెలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు**
- **కేజీబీవీ, యూఆర్ఎస్లో కుంటుపడుతున్న విద్యాబోధన**
- **పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో స్టూడెంట్స్, పేరెంట్స్ ఆందోళన**
- **ఎమ్మార్సీలు, డీఈఓ ఆఫీస్లలో స్థంభించిన పనులు**
- **సంగారెడ్డి జహీరాబాద్ ఝరాసంగం మండల్**




సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ తమ డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఉద్యోగులు గత 11 రోజులుగా నిరవ ధిక సమ్మె చేస్తుండటం విద్యారంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లాలో ఎంఈఓ ఆఫీస్లలో పనిచేసే 48 మంది, కాంప్లెక్స్ స్థాయిలో పనిచేసే 66 మంది, స్కూళ్లలో పనిచేసే 78 మంది, కేజీబీవీలు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేసే 364 మంది, భవిత సెంటర్ లలో పనిచేసే 29 మంది. డీఈఓ ఆఫీస్లో పనిచేసే 7 గురు కలిపి మొత్తం 585 మంది ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు.

పలు స్కూళ్లలో విద్యా బోధనకు ఆటంకం ఏర్పడి సిలబస్ జరగక విద్యార్థులు నష్టపోతున్నారు. మండల వనరుల కేంద్రాలు (ఎమ్మార్సీ), జిల్లా విద్యాశాఖ కార్యాలయం (డీఈఓ)లలో పనులు ఆగిపోయాయి. విద్యాభివృద్ధి, స్కూళ్లలో వసతుల మెరుగుదలకు, టీచర్స్ మెడికల్ బిల్స్, ఇంక్రిమెంట్స్ కుసబంధించి ఫైల్స్ పెండింగ్ లో పడిపోతున్నాయి. జిల్లాలోని 20 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయా లు (కేజీబీవీ)లో పనిచేసే కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్ టీ) సమ్మె చేస్తుండటంతో సిలబస్ఆగిపోయింది. దీంతో పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండటంతో స్టూడెంట్స్, పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు. స్పెషల్ ఆఫీసర్లు కూడా సమ్మెలో పాల్గొంటుండటంతో కేజీబీవీల నిర్వహణ దెబ్బతిన్న ది. కంప్యూటర్ ఆపరేటర్లు విధులకు హాజరుకాక పోవడంతో విద్యార్థులకు సంబంధించిన వివరాల ఆన్లైన్, ఉన్నతాధికారులకు రిపోర్టులు పంపడం నిలిచిపోయింది. హైస్కూళ్లలో పనిచేసే పార్ట్ టైం ఇన్స్టక్టర్లు సమ్మె చేస్తుండటంతో కంప్యూటర్, ఆర్ట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నిలిచిపోయింది. క్లస్టర్ రీసోర్స్ పర్సన్ (సీఆర్పీ)లు సమ్మెలో పాల్గొంటుండటంతో స్కూల్ల పర్యవేక్షణ కొరవడింది. ఐఆర్పీల సమ్మెతో భవిత సెంటర్ లు పనిచేయక దివ్యాంగ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఆఫీస్లలో పనులు జరగక...

ఎమ్మార్సీలలో పనిచేసే ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు విధులు బహిష్కరించడం తోటీచర్లకు సంబంధించిన మెడికల్ బిల్లులు, లీవ్ లకు సంబంధించిన పలు ప్రొసీడింగ్ లు, ఇంక్రిమెం ట్ ప్రొసీడింగ్ లు ఆగిపోయాయి. స్కూల్ లకు చేరా ల్సిన మధ్యాహ్న భోజన బియ్యం ఆలస్యం అవుతోంది. స్టూడెంట్స్ యూనిఫాంల డిక్లరేషన్ల సమయానికి అందకపోవడం వల్ల కుట్టడం ఆలస్యం అవుతోంది. స్కూల్ లకు సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇతర వసతుల వివరాలు ఆన్లైన్ నమోదు, స్టూడెంట్స్ బయోమెట్రిక్ హాజరు, మార్కులు ఆన్లైన్ చేయడం, అమ్మ ఆదర్శ పాఠశాలకు, మన ఊరు మన బడి స్కీంలకు సంబంధించిన రిపోర్టులు, ఎస్ఎస్ సీ పరీ క్షల నామినల్ రోల్స్ ఉన్నతాధికారులకు పంపడం ఆలస్యం అవుతోంది. అలాగే బడి బయట పిల్లలకు సంబంధించిన సర్వే నిలిచిపోయింది. డీఈఓ ఆఫీస్ లో పనిచేసే ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు సైతం సమ్మెలో ఉండటంతో ప్రభుత్వం నుంచి వచ్చే ఉత్తర్వులు. అదేశాలు మండలాలకు పంపడం, జిల్లా నుంచి ఉన్నతాధికారులకు రిపోర్టు పంపడానికి అవరోధం ఏర్పడింది.

## నేడు... ఖమ్మంలో నిర్వహించే కాంగ్రెస్

- **ర్యాలీకి పార్టీ నాయకులకు, శ్రేణులకు ఆహ్వానం..**
- **ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపు ..**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా.. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయం ( సంజీవరెడ్డి భవన్) నుంచి జెడ్పీ సెంటర్ వరకు జరిగే నిరసన ర్యాలీకి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సి%శీ%దిగా కోరారు. అనంతరం నూతన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించే.. కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిదిగా కోరారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి...

- **అర్హులైన గిరిజనులందరికీ పోడు పట్టాలు ఇచ్చి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి.**
- **తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. .. ఐటీడీప ఎదుటనిరసన.**
- **మెమోరాండం అందజేసిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ లందరికీ ఆంక్షలు లేని షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇచ్చి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ ఎం పార్టీ కార్యాలయం నుండి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పలు షరతులతో కూడిన మెమోరాండంను ఐటీడీఏ కార్యాలయంలో అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం చతిస్గడ్ ప్రాంతం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వచ్చి 50 ఏళ్లగా దండకారణ్యంలో ఎటువంటి వసతులు లేకుండా జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల నాడు కేసీఆర్ ప్రభుత్వం నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చవితి తల్లి ప్రేమను వలగబోస్తున్నాయని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క వ్యక్తి ఏ రాష్ట్రంలోనైనా తాను జీవించే హక్కు ఉందని ఆయన గుర్తు చేశారు. సగటు మానవుడికి ఉండే హక్కులను పాలకులు తెలుసుకొని పాలించాల్సి ఉందని ఆయన హితవు పలికారు. చతిస్గడ్ లో ఉన్న కఠినమైన కొన్ని సమస్యల వలన 50 సంవత్సరాల క్రితం వచ్చి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు 2021 వరకు షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఇప్పుడు ఇవ్వకపోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఉందని ఆయన విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని గిరిజన జండా చేతిలో పట్టి పిల్లా జిల్లా తేడా లేకుండా చంటి పిల్లలతో సైతం వందలాదికి తరలివచ్చిన ఆదివాసి గిరిజనుల నినాదాలతో ఐటిడిఏ పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోగా వలస ఆదివాసీల సమస్యలు పరిష్కారం ఇచ్చే అంతవరకు ఉద్యమాన్ని వీడేది లేదని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ మడివి రమేష్ గౌరీ నాగేశ్వరరావు కొమరం కాంతారావు ఉప గోవర్ధన్ కారం నరేష్ కొమరం చంటి దొడ్డి హరి నాగవర్మ బాబురావు కోసం లక్ష్మయ్య పోడియం పవన్ సిఐటియు నాయకులు ఎంబీ నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి కనితి సీత కూసుం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## జీవదాన్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 23/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిమున్సిపల్ పరిధి లోనిజీవదాన్ హైస్కూల్ లో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా ని ర్వహించారుపాఠశాలప్రిన్సిపల్ ఫాదర్ బా బు వైస్ ప్రిన్సిపల్ జోబీష్ లఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగాఎల్లారెడ్డిమున్సిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ మండలఅ ధ్యక్షుడు కురుమసాయిబాబా హాజరయ్యా రుఈసందర్భంగావారుమాట్లాడుతూ సమ స్త మానవాళికి రక్షకుడు ఏసుప్రభువని ఆ యన బోధనలు ప్రపంచ మానవాళికి ఆద ర్శణియమనిఅన్నారుప్రతిమానవుడు ఇత రులపై ప్రేమకరుణచూపాలనిఅన్నారుఅ నంతరంకాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షుడు కురుమసాయిబాబామాట్లాడుతూక్రిస్మస్ గొప్పతనాన్ని వివరించారు కరుణామయు డైనయేసుప్రభువులోకరక్షకుడని ఆయన శాంతిమార్గాన్ని ప్రబోధించాడని మంచి మా ర్గంలోనడవడంకోసంఆయన మార్గదర్శకు డిగా ప్రబోధించాడని ఏసుక్రీస్తును కొనియా డారు పాఠశాలలో విద్యార్థులుఏర్పాటు చే సిన ఏసుక్రీస్తుజన్మ వృత్తాంతాన్ని తెలియ జేసేసన్నివేశాలుఅందరినీ ఆకట్టుకున్నాయి మేరీమాతపశువులపాకలోబాలయేసుకు జన్మనివ్వడం దేవదూతలు గొర్రెలకాపర్లు ఆశీర్వాదాలు అందించడంవేగుచుక్క ప్రభు వు జన్మస్థానాన్నితెలియచెప్పేసన్నివేశాల తో పాఠశాలచిన్నారులువేషధారణలతో చూపరులను అబ్బురపరిచారుమేరీమాత శాంతాక్లాజ్ క్రిస్మస్ ట్రీ దేవదూతలు గొర్రెల కాపరుల వేషధారణతో చిన్నారులు ప్రేక్షకు లనుఆకట్టుకున్నారువిద్యార్థులుప్రద ర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలుతిలకించి నవారందరినీఆకట్టుకున్నాయి ఆటలుపా టలునాటికలరూపంలో సెమీ క్రిస్మస్ వేడుక లుఘనంగాజరిగాయి ఈకార్యక్రమంలో పా ఠశాలఅధ్యాపకబృందం పాఠశాలసిబ్బంది తో పాటు విద్యార్థులతల్లిదండ్రులు తదిత రులు పాల్గొన్నారు

## చెల్లని చెక్కు కేసులో 6 నెల్లలు జైలు శిక్ష



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్: భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి సోమవారం చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5,00,000/- జరిమానా విధించారు. కల్లెం వీరాంజనేయులు వద్ద రాంశెట్టి శ్రీను(ఐటీసీ ఎంప్లాయ్ సారపాక) 5 లక్షల రూపాయలు చెక్ హామీగా పెట్టి రూ. 5,00,000/- తీసుకున్నాడు.ఆ చెక్ బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయింది. సదరు కల్లెం వీరాంజనేయులు కోర్టులో కేసు వేయడం జరిగింది. సదరుకోర్టులో వాదపవాదములు అనంతరం ముద్దాయి రామ్ శెట్టి శ్రీనుకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 5,00,000/- నష్టపరిహారం విధించారు. పిర్యాదు తరుపున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించడం జరిగింది

## రోటరీ క్లబ్ చే నిరుపేద కుటుంబానికి తోపుడు బండి సాయం

**సమాజంలో సాయం కోసం ఎదురుచూసే వారికి సహాయం చేయడమే ప్రపంచ రోటరీ సభ్యుల లక్ష్యం.. డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23 /అక్షరం న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ లెక్ డిస్ట్రిక్ మోయినా బాధ్ వారి సహకారం తో రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని 15000 విలువ గల తోపుడు బండి ని, సోలార్ లైట్ ను అందించారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబానికి కూరగాయలుఅమ్ముకొనుటకు చిరు వ్యాపారం చేసుకుని జీవనం సాగించడానికి 15000 విలువ గల తోపుడు బండిని అందించారు. సమాజంలో సాయం కోసం ఎదురుచూసే వారికి సహాయం చేయడమే ప్రపంచ రోటరీ సభ్యుల లక్ష్యమని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారుఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు మడిపెద్ది, కార్యదర్శి గంజి సంపత్, ట్రెజరర్ ధనకొండ రాఘవయ్య పాల్గొని తోపుడు బండిని అందించారు.

## విద్యార్థుల్లో ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

టి. రమ, మండల విద్యాశాఖ అధికారి,

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ : మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ, భద్రాచలం ను మండల విద్యాశాఖ అధికారి టి. రమ సందర్శించారు. ఒకటో తరగతి విద్యార్థుల మరియు రెండవ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్ ని పరిశీలించడం జరిగింది. గౌరవ జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లాలో అన్ని మండలాలకు అందచేసిన నోటు పుస్తకాలు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉందని అభిప్రాయం వెలిబుచ్చారు. మూడో తరగతి గణిత భోదనని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని,విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడీ కార్డులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, మండల స్ట్రాంగ్ టీచర్ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# చిత్రోదయం

## సీఎం రేవంత్‌రెడ్డిని కలవనున్న టాలీవుడ్ ప్రముఖులు



పుష్పా-2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ లోని సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో ఇకపై ప్రీమియర్ షోలకు అనుమతి ఇచ్చేదిలేదని కాంగ్రెస్ సర్కార్ ప్రకటించింది. అదేవిధంగా సినిమా రేట్ల పెంపుకు అవకాశం లేదని స్పష్టం చేసింది. చారిత్రక, తెలంగాణ ఉద్యమం వంటి సినిమాలకు మాత్రమే టికెట్ల రేట్లు పెంపు అంశాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినీ ప్రముఖులు కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రామ్‌చరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిని కలవడంపై నిర్ణయం తీసుకుంటామని నిర్మాత నాగవంశీ చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని వెల్లడించారు. సంధ్య థియేటర్ వద్ద అనుకోని ఘటన జరిగిందన్నారు. ఏ హీరో, నిర్మాత అలా జరగాలని కోరుకోరని చెప్పారు. సినీ పరిశ్రమ ఏపీకి తరలిపోతుందనేది అవాస్తవమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమకు అక్కడి ప్రభుత్వం సహకరిస్తున్నదని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో షూటింగ్‌లు జరుగుతున్నాయని చెప్పారు.

## గూగుల్ సెర్చింగ్‌లో నెంబర్‌వన్‌గా.. త్రిప్తి డిమ్రీ




'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్ట్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.

## చిరు ఫ్యాన్స్ తిట్టుకున్నా.. పర్వాలేదు

వాల్తేరు వీరయ్య కంటే డాకు మహారాజ్ బాగా తీశాడు : నాగవంశీ

సినిమా విడుదల సమయంలో సెన్సేషనల్ కామెంట్స్ చేసే నిర్మాత సూర్యదేవర నాగవంశీ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మెగాస్టార్ అభిమానులు తిట్టుకున్నా ఫర్వాలేదు. కానీ దర్శకుడు బాబీ 'వాల్తేరు వీరయ్య' కంటే 'డాకు మహారాజ్' సినిమాని బాగా తీశాడు' అని కామెంట్స్ చేశాడు. ఈ విషయంలో చిరంజీవి ఫ్యాన్స్ తనని తిట్టుకున్నా పర్లేదని స్టేట్ మెంట్ ఇచ్చారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగవంశీ ఈ వ్యాఖ్యలు చేశారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో నాగవంశీ నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. బాబీ దేవోల్, చాందిని చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 12న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే జనవరి 4న అమెరికాలో ఓ ఈవెంట్ ప్లాన్ చేశారు. మరో ఈవెంట్ విజయవాడలో నిర్వహిస్తామని చెప్పారు. ఆయన మాట్లాడుతూ "బాలకృష్ణతో వర్క్ చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. ఇప్పటికి కుదిరింది.



# సీఎం నిర్ణయంతో సింగిల్ స్క్రీన్లు బతికిపోయాయి

### సీఎం నిర్ణయాన్ని స్వాగతించిన ఎగ్జిబిటర్లు



రానున్న రోజుల్లో బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం ఎగ్జిబిటర్లు మాట్లాడుతూ "కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్ యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలో అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయాలన్న నిర్ణయం నిర్ణయం కరెక్ట్ కాదు. బెనిఫిట్ షోల, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొస్తాం. పెంచిన టికెట్ రేట్ల బారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80 శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయి" అని విజేందర్ రెడ్డి అన్నారు.

# క్రికెట్‌కు సచిన్ ఎలాగో.. ఇండియన్ సినిమాకు శంకర్ అలాగా : రామ్‌చరణ్




శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్రైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

## ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు తావులేదు : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతికదాడుల కు తావులేదని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదన్నారు. సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన అంశం కోర్టులో ఉందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎక్స్ వేదికగా అన్నారు.

## క్యాలెండర్ ఇయర్‌లో మూడోసారి 600కు పైగా పరుగులు

### స్మృతి మంధాన ప్రస్తుతం అద్భుతమైన ఫామ్



స్మృతి మంధాన ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి ODIలో 91 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా ఐదవ ఫిఫ్టీ ప్లస్ స్కోర్ కావడం గమనార్హం. ఈ కాలంలో ఆమె స్కోర్లు- 91, 77, 62, 54, 105లుగా నిలిచాయి. స్మృతి మంధాన తన ఇన్నింగ్స్‌లో 91 పరుగులతో 2024లో 600కు పైగా వన్డే పరుగులు పూర్తి చేసింది. ఒక క్యాలెండర్ ఇయర్‌లో మూడోసారి 600కు పైగా పరుగులు చేసిన తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా ఆమె నిలిచింది. ఈ ఏడాది టీ20 ఇంటర్నేషనల్‌లో 600పైగా పరుగులు కూడా చేసింది. 2018లో కూడా రెండు ఫార్మాట్లలో ఇలా చేయడం గమనార్హం. స్మృతి మంధాన 2024లో అంతర్జాతీయంగా 1602 పరుగులు చేసింది. దీని ద్వారా మహిళల క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక అంతర్జాతీయ పరుగులు చేసిన క్రీడాకారిణిగా సరికొత్త రికార్డు సృష్టించింది. 2024లోనే 1593 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన లారా వూల్‌వర్త్ రికార్డును బద్దలు కొట్టింది. స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో 50 ప్లస్ 71 సార్లు స్కోర్ చేసింది. అలాగే, ఇతర ఎడమచేతి వాటం కలిగిన భారతీయ క్రికెటర్లందరూ అంతర్జాతీయ క్రికెట్‌లో 78 సార్లు యాభై ప్లస్ స్కోర్లు సాధించారు. మహిళల క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-5 జాబితాలో స్మృతి మంధాన పేరు మూడుసార్లు కనిపిస్తుంది. అంతకుముందు 2018లో 1291 పరుగులు, 2022లో 1290 పరుగులు చేసింది. స్మృతి మంధాన మహిళల వన్డేలో తొంభైలలో ఆరోసారి ఔట్ అయింది. ఈ విషయంలో ఆమె ఆస్ట్రేలియాకు చెందిన అలిస్ పెర్రీని సమం చేసింది. భారతీయుల్లో మంధాన తర్వాత ఇలా ఐదుసార్లు చేసిన లిస్టులో మిథాలీ రాజ్ ఉంది. 2024లో భారత్ తరఫున స్మృతి మంధాన అత్యధికంగా 1602 పరుగులు చేసింది. ఆమెకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. దీని ద్వారా ఆమె ఈ సంఖ్యను మరింత ముందుకు తీసుకెళ్లవచ్చు. 868 పరుగులు చేసిన షెఫాలీ వర్మ పేరు భారతీయుల్లో తర్వాతి స్థానంలో ఉంది.

## కృనాల్ పాండ్యా, విష్ణు సోలంకి అద్భుతమైన ఇన్నింగ్స్‌లు

విజయ్ హజారే ట్రోఫీలో బరోడా జట్టు అద్భుతాలు సృష్టించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో కృనాల్ పాండ్యా సారథ్యంలోని ఈ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 403 పరుగులు చేసింది. బరోడా తరఫున 25 ఏళ్ల యువ ఓపెనర్ నినాద్ రథ్వా అద్భుత సెంచరీ చేయగా, పార్త్ కోహ్లి, కృనాల్ పాండ్యా హాఫ్ సెంచరీలతో చెలరేగడం విశేషం. బరోడా జట్టు మొత్తంగా 14 సిక్సర్లు, 37 ఫోర్లతో కేరళ బౌలర్లను ఉతికిఆరేసింది. ఈ సీజన్‌లో తొలిసారిగా ఓ జట్టు స్కోరు 400 దాటడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా వేగంగా పరుగులు చేసేందుకు ప్రయత్నించింది. కానీ ఈ ప్రయత్నంలో శాశ్వత్ రావత్ 10 పరుగులకే అవుటయ్యాడు. దీని తర్వాత పార్థ్ కోహ్లీతో కలిసి ఓపెనర్ నినాద్ రథ్వా 160 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కేరళను చిత్తు చేశాడు. నినాద్ రథ్వా 99 బంతుల్లో 136 పరుగులు చేశాడు.

# విషమించిన వినోద్ కాంబ్లీ ఆరోగ్యం



టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం మళ్లీ విషమించింది. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను శనివారం రాత్రి కుటుంబ సభ్యులు మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. థానేలోని ఆకృతి ఆసుపత్రిలో చేరిన వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం కఠినంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే తన చిన్ననాటి సచిన్ టెండూల్కర్‌ను కలుసుకున్న 52 ఏళ్ల వినోద్ కాంబ్లీ.. అతని అపార్థం చేసుకున్నానని మీడియాకు తెలిపారు. తమ కోచ్ రమాకాంత్ అచ్రేకర్ మెమోరియల్ కార్యక్రమంలో సచిన్‌ను కాంబ్లీ కలుసుకున్నారు. ఈ ఈవెంట్‌లో కాంబ్లీ వీల్‌చైర్‌లో కనిపించడంతో అభిమానులు, సహచర ఆటగాళ్లు ఆందోళనకు గురయ్యారు. కాంబ్లీ తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం ఇదే తొలి సారి కాదు. గతంలో ఆయన అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కానీ ఈసారి ఆయనకు ఆర్థిక సాయం చేసేందుకు 1983 వరల్డ్ కప్ జట్టు సభ్యులు ముందుకు వచ్చారు. అయితే ఇందుకు వారు ఓ కండిషన్ పెట్టారు. తాగుడు మానేసి రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్తానంటేనే సాయం చేస్తామని చెప్పారు. అందుకు కాంబ్లీ అంగీకరించాడు. తనకు వచ్చే పెన్షన్‌తో కాలం వెల్లదీస్తున్నానని, తన కుటుంబ సభ్యులు ఎంతో చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ జడేజా తనకు మంచి మిత్రుడని, ఇటీవల తనకు చూడడానికి కూడా వచ్చాడని, 'కమాన్ గెటప్' అంటూ తనను ఉత్సాహపరిచాడని కాంబ్లీ గుర్తుచేసుకున్నారు. ఆలస్యంగానైనా చాలా మంది ఇప్పుడు తనను చూడడానికి వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బీసీసీఐ కూడా తనకు అండగా నిలుస్తుందని , అబెయ్ కురువిల్ల (మాజీ ఇండియన్ పేసర్) కూడా బీసీసీఐతో ఉన్నారని, తనతోనూ, తన భార్యతోనూ ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారని కాంబ్లీ చెప్పుకొచ్చారు. సచిన్ తనకు ఎప్పుడూ ఏమీ చేయలేదని అపార్థం చేసుకున్నానని చెప్పారు. గతంలో తనకు జరిగిన రెండు సర్జరీలకు సచినే సాయం చేశాడనే విషయం తర్వాత తెలిసిందన్నారు. తమ స్నేహం ఎప్పటిలాగే ఉందని చెప్పుకొచ్చారు.

# అద్భుతమైన ఫామ్‌లో ఉన్న బుమ్రా



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు అందరి వాదనలు తప్పని టీమిండియా నిరూపించి సిరీస్‌ను 1-1తో సమంగా ఉంచుకుంది. ఈ సిరీస్‌లో మూడు టెస్టు మ్యాచ్‌లు పూర్తయినా ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు ఆధిక్యం సాధించలేకపోయింది. దీనికి అతిపెద్ద కారణం టీమ్ ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా. అతను ఆస్ట్రేలియాను దాదాపు ఒంటరిగా ఎదుర్కొన్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు అతను మెల్‌బోర్న్‌లో జరిగే నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో తన పాత రికార్డును మార్చగలడు. ఒక సంవత్సరంలో 80 వికెట్లకు పైగా తీసిన రికార్డ్ బుమ్రా ఖాతాలో చేరింది. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. టెస్టు సిరీస్ గమనాన్ని నిర్ణయించడంలో ఈ మ్యాచ్ కీలక పాత్ర పోషిస్తుంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో వైట్‌వాష్‌కు గురైన అవమానాన్ని ఎదుర్కొని ఈ టూర్‌కు వచ్చిన టీమిండియా ఇప్పటివరకు ఊహించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇందులో హీరోగా బుమ్రా నిలిచాడు. బుమ్రా విధ్వంసక బౌలింగ్‌తో సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లోనే ఆధిక్యం సాధించి ఆస్ట్రేలియాకు షాకిచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా బలమైన పునరాగమనం చేసినా ప్రస్తుతం సిరీస్ సమమైంది. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది. ఈ ఏడాది టెస్టుల్లో బుమ్రా 24 ఇన్నింగ్స్‌ల్లో 62 వికెట్లు తీయగా, 8 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీశాడు. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది. ఈ ఏడాది టెస్టుల్లో బుమ్రా 24 ఇన్నింగ్స్‌ల్లో 62 వికెట్లు తీయగా, 8 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీశాడు. ప్రస్తుతం బుమ్రా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఏది ఏమైనప్పటికీ, మెల్‌బోర్న్ మైదానంలో అతని రికార్డు కూడా అద్భుతమైనది. అతను ఇక్కడ 2 టెస్టులు మాత్రమే ఆడాడు. అందులో అతను 4 ఇన్నింగ్స్‌లలో 13 అద్భుతమైన సగటుతో 15 వికెట్లు తీసుకున్నాడు. 2018లో తొలిసారి ఇక్కడ ఆడుతున్న బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లోనే 6 వికెట్లు పడగొట్టాడు. ఆ మ్యాచ్‌లో తన పేరిట 9 వికెట్లు తీశాడు.

# టీమిండియాకు ఎంపికైన తనుష్ కోటియన్



ముంబై ఆల్‌రౌండర్ తనుష్ కోటియన్ టీమిండియాకు ఎంపికయ్యాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూడు టెస్ట్‌లు ముగియగా ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్ట్ వర్షం కారణంగా డ్రా అయింది. మూడో టెస్ట్ అనంతరం టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రిటైర్మెంట్ ప్రకటించిన మరుసటి రోజు అశ్విన్ స్వదేశం వచ్చాడు. దాంతో అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన తనుష్ కోటియన్‌ను చివరి రెండు టెస్ట్‌లకు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్ట్‌తో పాటు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరిగే చివరి టెస్ట్‌కు తనుష్ కోటియన్ భారత జట్టుకు అందుబాటులో ఉండనున్నాడు. ఆఫ్ స్పిన్నర్ అయిన 26 ఏళ్ల తనుష్ కోటియన్ ముంబై తరఫున దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ప్రతిష్టాత్మక వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున తనుష్ కోటియన్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. 10 ఓవర్లు బౌలింగ్ చేసి 38 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అశ్విన్ తరహాలో ఆఫ్ స్పిన్ వేయడంతో పాటు లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉండటం తనుష్ కోటియన్‌కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం ఆసీస్ పర్యటనలో ఉన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో కూడిన స్పిన్ విభాగంలో తనుష్ కోటియన్ భాగం కానున్నాడు. ఇప్పటి వరకు 33 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన తనుష్ కోటియన్ 101 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. బ్యాటర్‌గా రెండు శతకాలతో పాటు 13 హాఫ్ సెంచరీలతో 1525 పరుగులు చేశాడు. గత ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన తనుష్ కోటియన్.. ఈ సీజన్‌లో మాత్రం అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే తనుష్ కోటియన్ ఎంపికపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## రసవత్తరంగా మారిన డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ రేసు

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025 ఫైనల్ రేసు రసవత్తరంగా మారింది. ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో సౌతాఫ్రికా 63.33 విజయాల శాతంతో అగ్రస్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా(58.89), భారత్(55.88)తో రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌కు సౌతాఫ్రికా అడుగు దూరంలో నిలిచింది. మరో మ్యాచ్ గెలిస్తే సఫారీ టీమ్ అధికారికంగా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుతోంది. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో ఆ జట్టుకు ఇంకా రెండే మ్యాచ్‌లు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సొంతగడ్డపై రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ గెలిచినా సౌతాఫ్రికా ఫైనల్ చేరుతోంది. అయితే ఈ రెండు మ్యాచ్‌ల్లో పాకిస్థాన్‌ను సౌతాఫ్రికా ఓడిస్తే మాత్రం ఆ జట్టు ఫైనల్ రేసు నుంచి తప్పుకుంటుంది. ప్రస్తుతం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్.. మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. తద్వారా సఫారీ గడ్డపై వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ చేసిన తొలి జట్టుగా పాకిస్థాన్ చరిత్రకెక్కింది. వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో.. టెస్ట్ సిరీస్ కూడా క్లీన్ స్వీప్ చేస్తుందనే ప్రచారం జోరందుకుంది. టెస్ట్ సిరీస్‌లో సౌతాఫ్రికా రెండు మ్యాచ్‌లు ఓడితే ఆ జట్టు విన్నింగ్ పర్సంటేజీ 52.78కి పడిపోతుంది. అప్పుడు ఫైనల్ చేరేందుకు భారత్‌కు మార్గం సుగమమవుతోంది. ప్రస్తుతం భారత్-ఆస్ట్రేలియా ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూడు మ్యాచ్‌లు ముగియగా ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. మూడో టెస్ట్ డ్రా అయ్యింది. చివరి రెండు టెస్ట్‌లను భారత్ గెలిచి 3-1తో సిరీస్ కైవసం చేసుకుంటే భారత్ ఫైనల్ బెర్త్ ఖాయం అవుతోంది. అలా కాకుండా ఒక్క మ్యాచ్ ఓడినా.. రెండింటిలో, డ్రా చేసుకున్నా ఫైనల్ బెర్త్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఒకవేళ సౌతాఫ్రికా చివరి రెండు టెస్ట్‌ల్లో ఓడితే భారత్.. తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి గెలిచినా ఫైనల్ బెర్త్ దక్కుతోంది. మరోవైపు ఆసీస్.. శ్రీలంకతో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌ను గెలిస్తే ఫైనల్ చేరుతోంది. లేదంటే భారత్‌తో ఒకటి, శ్రీలంకతో ఒక్క మ్యాచ్ అయినా గెలవాలి. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాను టెస్ట్‌ల్లో కూడా పాకిస్థాన్ క్లీన్ స్వీప్ చేయాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609